క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి: పట్టణంలోని వినాయక చౌరస్తా నుంచి ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల వరకు విద్యుత్ సరఫరాలో శుక్రవారం అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త ఎల్‌టీ లైన్ వేయడంతో పాటు డీటీఆర్‌ల మార్పు కారణంగా ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వినాయక చౌరస్తా, పాత బస్టాండ్, శృతినగర్, సంతోష్‌నగర్, పెంటాజీనగర్, ఠాగూర్‌రోడ్, గంజ్, ఆర్బీనగర్, సంజీవనగర్, హన్మాన్‌వాడ ఏరియాలో విద్యుత్ సరఫరా ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారుల సర్వీసులు కొత్త ఎల్‌టీ లైన్‌కు మార్పు చేసేందుకు కొత్త సర్వీస్ వైరు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు.

ఆర్డీఓకు వినతి

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని 700 సర్వే నంబర్‌లో పేదలకు కేటాయించిన స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీఓ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శివర్గ సభ్యురాలు కల్లూరి నాగమణి, పట్టణ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, వల్లాస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ కళాశాలలో జాబ్‌మేళా

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలోని స్వామి వివేకానంద ఫార్మసీ కళాశాలలో గురువారం ఆప్టీవల్ హెల్త్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మెడ్‌ప్లస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న 52 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా 27 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు డైరెక్టర్ ఉదయ్‌కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ కె.హేమామాలిని, హెచ్ఆర్ మేనేజర్ ఎండీ తాజుద్దీన్, విద్యా సలహాదారు కె.రాజిరెడ్డి నియామక పత్రాలను అందజేశారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మంత్రికి వినతి



మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్‌లు

రాజాపేట : గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ గురువారం మాజీ సర్పంచ్‌ల సంఘం జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, రాంపాక నాగయ్య, ఎల్లారెడ్డి, అరవింద్ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



మోత్కూరు : నగదు ఇస్తున్న నాయకులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతానికి చెందిన మోటార్ మెకానిక్ వాసం నారాయణ (60) ఇటీవల మృతి చెందారు. మృతుడి కుటుంబానికి గురువారం కాలనీ వాసులు రూ.36వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోడ బాబురావు, బొడ్డుపల్లి వెంకన్న, పసల శ్రీను, కొకుంట్ల మధు, కోడూరు రాములు, చుక్క యాదయ్య, గుర్రం మోహన్‌రెడ్డి, బూషన్‌పల్లి యాదయ్య, పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గట్టు అశోక్‌ను గురువారం పలువురు బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. అతడి పిల్లల చదువుల కోసం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ రూ. 50వేల ఆర్థికసాయం, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.

అడ్డగూడూరు : మండలంలోని డి.రేపాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చిప్పలపల్లి ముత్తయ్య ఇటీవల మృతి చెందారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ గురువారం ముత్తయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు.

వలిగొండ : మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన బోళ్ల శేఖర్ ఇటీవల మృతిచెందాడు. గ్రామానికి చెందిన పలువురు నాయకులు గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన సీఎస్ రెడ్డి రూ.6 వేలు, తుమ్మల నర్సయ్య సేవా సమితి ఆధ్వర్యంలో రూ. 6 వేలు, చిట్టెడి జనార్దన్ రెడ్డి రూ. 5 వేలు, పలువురు గ్రామస్తులు రూ.7 వేల ఆర్థిక సాయం అందజేశారు.

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన భాషపల్లి ఉపేంద్రచారి ఇటీవల మృతి చెందారు. పలువురు గ్రామస్తులు గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.28 వేల ఆర్థిక సాయం అందజేశారు.

అద్దె భవనం.. అవస్థలు అనేకం

- మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలకు సొంత భవనం కరువు
- అరకొర వసతులు.. అధ్వానంగా రోడ్డు
- చిన్నపాటి వర్షానికే కురుస్తున్న తరగతి గదులు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



మహాత్మాజ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల



అధ్వానంగా ఉన్న పాఠశాలకు వెళ్లే రోడ్డు

మోటకొండూర్ : పేదింటి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యనందించాలనే ఉద్దేశంతో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల సమస్యల వలయంలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతోంది. 2017- 2018 విద్యాసంవత్సరంలో 7వ తరగతితో ప్రారంభమైన ఈ గురుకుల పాఠశాలను ప్రతి సంవత్సరం అప్‌గ్రేడ్ చేస్తూ 2021-2022 విద్యా సంవత్సరం వచ్చే సరికి ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూప్‌లు ఏర్పాటు చేసి పాఠశాలలో 640 మంది విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు వీలు కల్పించారు. ప్రస్తుతానికి 470 మంది పాఠశాల విద్యార్థులు, 151 మంది కళాశాల విద్యార్థులతో మొత్తం 621 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలలో 30 మంది టీచర్లు, 15 మంది సపోర్ట్ స్టాఫ్ విధులు నిర్వహించారు.

అద్దె భవనంలోనే..

2017- 2018 విద్యాసంవత్సరంలో మోటకొండూర్‌కు 2 కిలోమీటర్‌ల దూరంలో వెంచర్‌లో ఉన్న ప్రైవేటు భవనాన్ని అద్దెకు తీసుకుని పాఠశాలను ప్రారంభించారు. ప్రతి నెల లక్ష రూపాయల అద్దె చెల్లిస్తూ నేటికీ ఆ భవనంలోనే పాఠశాల, కళాశాలను కొనసాగిస్తున్నారు. అద్దె భవనంలో కొనసాగుతున్న ఈ భవనంలో సరైన వసతులు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసిన తరగతి గదులు కురుస్తున్నాయి. రాత్రి వేళ కొన్ని సందర్భాల్లో కరెంటు కోత ఏర్పడుతుండడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలను ప్రారంభించి ఎనిమిదేళ్లవుతున్నా పక్కా భవనం నిర్మించడానికి అటు పాలకులు, ఇటు అధికారులు చొరవ చూపడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.

అధ్వానంగా రోడ్డు

పాఠశాలను మండల కేంద్రానికి 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఓ ప్రైవేటు భవనంలో ఏర్పాటు చేశారు. పాఠశాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గం లేదు. పాఠశాలకు వరకు మట్టి రోడ్డు మాత్రమే ఉంది. దీంతో వర్షం పడితే ఈ రహదారి పూర్తిగా బురదమయంగా మారుతోంది. దీంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా మండల కేంద్రంలో గురుకుల పాఠశాలకు స్థలం కేటాయించి నూతన భవనాన్ని నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

పక్కా భవనం నిర్మించాలి



"గురుకుల పాఠశాల ఏర్పాటు నుంచి నా కూతురుని ఈ పాఠశాలలోనే చదివిస్తున్నాను. ఇప్పుడు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. పాఠశాల ప్రారంభం నుంచి అద్దె భవనంలోనే పాఠశాలను కొనసాగిస్తున్నారు. అద్దె భవనంలో సరైన వసతులు లేవు. పాఠశాలకు మండల కేంద్రంలో స్థలాన్ని కేటాయించి పక్కా భవనాన్ని నిర్మించాలని కోరుతున్నాం.

– గాజుల బాలరాజు గౌడ్, విద్యార్థిని తండ్రి, మోటకొండూర్

ఉత్తమ విద్య అందిస్తున్నాం



"గురుకుల పాఠశాలలో నాణ్యమైన భోజన వసతితో పాటు ఉత్తమ విద్యను అందిస్తున్నాం. ప్రతి ఏటా పదవ తరగతి, ఇంటర్‌లో రాష్ట్ర, జిల్లా ర్యాంక్‌లను సాధిస్తున్నాం. పాఠశాలలో చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి. వర్షం కురిస్తే తరగతి గదుల్లో వాటర్ లీకేజ్ అవుతుంది. రోడ్డు సమస్య ఉంది.

– జ్యోతి, పాఠశాల ప్రిన్సిపాల్

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

తుర్కపల్లి: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాల్, పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులను సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, తహసీల్దార్ దేశ్యానాయక్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, నాయకులు ధనావత్ శంకర్ నాయక్, చాడ భాస్కర్ రెడ్డి, మోహన్ బాబు, హనుమంత రెడ్డి, ఐలయ్య, శ్రీనువాస్, రాజారాం నాయక్, బాస్కర్‌నాయక్, సొన్నాయిల రఘు,మధు, దుర్వసులు, పట్టునాయక్, ఎలుగల వెంకటేష్, ఎస్ఐ తక్యుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా



ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

ఆలేరు: పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించా రు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ స భ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ కొలనుపాక సర్వేనంబర్ 8లోని మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. వినతిపత్రం అందజేసినవారిలో పార్వతి, సంపతి, ప్రవీణ్, సుశీల, ఉప్పలమ్మ, యాదమ్మ, లక్ష్మి, సంధ్య, మంజుల, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్య తీసుకోవాలి

ఆలేరు : అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్య తీసుకోవాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ఎంఈఓ ఎర్ర లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లా డారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు గంగేష్,కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధి దశరథ,ఆలేటి ప్రదీప్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలి



మోత్కూరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 14న తిరుమలగిరి మండలంలో నిర్వహించనున్న సీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువార మోత్కూరులో ఏర్పాటు చేసిన బహిరంగ సభ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తుంగతుర్తి నియోజకవర్గం నుంచే ప్రారంభించనున్నట్లు తెలిపారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, మండల, పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, రామచంద్రు గౌడ్, బాలరాజు గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. మున్సిపల్ కేంద్రంలోని కాశవారిగూడెంలో ఓ ఇంటి ఆవరణలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఎమ్మెల్యే మందుల సామేల్ పరిశీలించారు. ఇంటి స్థలం ఆవరణలో ఉన్న విద్యుత్ తొలగించాలని ఆదేశించారు.

అడ్డగూడూరు : నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా ఈ నెల 14న సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో నిర్వహించనున్న సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిమ్మనగుడి జోజి, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరజన్ రెడ్డి , ఎలింగాల నర్సిరెడ్డి ,డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, రవీందర్, లక్ష్మయ్య, గుండిగ జోసఫ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

భువనగిరిటౌన్ : నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడుతాయని ఎస్ఐ బి.కుమారస్వామి అన్నారు. పట్టణంలోని డాక్యుమెంట్ రైటర్లకు గురువారం సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు జయరాజు, హీనా, కానిస్టేబుల్ వేణు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

భూదాన్‌పోచంపల్లి : ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. పీవైఎల్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని దేశ్‌ముఖి పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలను బంద్ చేయించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు గోరుకంటి ముత్యాలు, లావణ్య, దీప్తి, లక్ష్మీనారాయణ, మహేందర్‌రెడ్డి, సాయి, గణేశ్, లోకేశ్, శేఖర్ రెడ్డి, మౌనిక, ఇందు, చంద్రయ్య, సంధ్య, మానస, నందిని, ప్రసన్న పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలి



బొమ్మలరామారం : సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి



మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

బొమ్మలరామారం : తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలి అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నా రు. గురువారం మండల కేంద్రంలో బీఎల్‌వోలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటరు జాబితాలో మృతి చెందిన, వివాహాలు జరిగిన వ్యక్తులను తొలగించి నూతనంగా ఓటరు జాబితా నమోదు చేయాలన్నారు. బూత్ లెవల్‌లో ఓటర్లతో అవగాహన గ్రూప్ ఏ ర్పాటు చేయాలన్నారు. బూత్ లెవల్ ఏజెంట్, వలంటీర్‌ల సమన్వయంతో ఓటరు లిస్ట్ సవరణ చేయాలన్నారు. తుది ఓటరు జాబితా అక్టోబర్ 5వ తేదీ తరువాత అందుబాటులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, మాస్టర్ ట్రైనర్‌లు రాజు, హరినాథ్ రెడ్డి, వెంకటేష్, దినేష్ కు మార్,ఉమా శంకర్, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

రాజాపేట : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తనిఖీ చేశారు. అనంతరం స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందజేస్తున్న భోజన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ అనిత, ఎంపీడీఓ నాగవేణి, డిప్యూటీ తహసిల్దార్ వెంకటరెడ్డి, ఆర్ఐలు రమేష్, నర్సింహులు ఉన్నారు.

ప్రతి ఇంటిని బీఎల్‌ఓలు సందర్శించాలి

మోత్కూరు : బీఎల్ఓలు ప్రతి ఇంటిని సందర్శించాలని సూర్యాపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ టి.రాంబాబు అన్నారు. గురువారం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూత్ లెవల్ ఆఫీసర్స్‌కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేర్లలో తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మరణించిన వారి పేర్లను తొలగించేందుకు మరణ ధృవీకరణ పత్రం తప్పని సరిగా పొందాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ పి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేయాలి



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది

చౌటుప్పల్ : ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేయాలని మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామ్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ బ్యాగ్ ఫ్రీ డే దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణ కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికులు, ట్రినిటీ పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటే ప్లాస్టిక్‌ను బహిష్కరించాలన్నారు. ప్లాస్టిక్ కారణంగా మనుషులలో వివిధ రకాల జన్యు పరమైన మార్పులు చోటుచేసుకోవడంతో ప్రాణాంతకమైన రోగాలబారిన పడుతున్నారన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పాటు సమాజాన్ని చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ట్రినిటీ స్కూల్ చైర్మన్ కెవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, రఘుపతి, హనుమాన్‌ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్ పాల్గొన్నారు.

విధుల పట్ల అలసత్వం వహించొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

ఆలేరు : మున్సిపల్ వార్డు అధికారులు తమ విధుల పట్ల అలసత్వం వహించొద్దని అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్‌రావు అన్నారు. గురువారం మున్సిపాలిటీ వార్డు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబుదారీగా పని చేయాలని సూచించారు. ప్రతి వార్డులో వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. మున్సిపాలిటీకి ఆదాయాన్ని సమకూర్చే ఇంటి, కుళాయి పన్నులను లక్ష్యం మేరకు వసూలు చేయాలన్నారు. వార్డుల్లో జనన,మరణ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మేనేజర్ జగన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

మోత్కూరు : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఏపూరి భాస్కర్‌రావు అన్నారు. గురువారం రాత్రి మోత్కూరులోని సాంఘిక, సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటలను పరిశీలించారు. నాణ్యమైన వంట సరుకులను వినియోగించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ శారద, మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్, ఎంపీడీఓ డి.బాలాజి తదితరులు పాల్గొన్నారు.

జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కో- ఆర్డినేటర్‌గా రమేష్



చౌటుప్పల్ : జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కో- ఆర్డినేటర్‌గా పట్టణ కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు పెద్దగోని రమేష్‌ను నియమిస్తూ గురువారం జాతీయ కో-ఆర్డినేటర్ శామ్యూల్ జార్జ్ కలైరాసర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ నుంచి ఐదుగురు కో-ఆర్డినేటర్లను నియమిస్తే అందులో తనకు అవకాశం దక్కడం ఆనందంగా ఉందన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నగదు ప్రోత్సాహకం అందజేస్తున్న డీఈఓ

వలిగొండ : దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డీఈఓ సత్యనారాయణ అన్నారు. మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు 1976- 77 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమకూర్చిన నగదు ప్రోత్సహకాలను గురువారం ఆయన అందజేశారు. స్థానిక అభయ ఆస్పత్రి యజమాని సుంకోజు చంద్రమౌళి డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గొల్ల అనిల్ కుమార్, సింగిరెడ్డి అనిత, లింగయ్య, ఎంఈఓ సుంకోజు భాస్కర్, ఉపాధ్యాయులు నాగేందర్, సైదారెడ్డి, గోపి, శ్రీనివాస్, విజయ నిర్మల, వెంకటేశ్వర్లు, స్వామి, నవీన్ కుమార్, కవిత, శివాజీ, జిలాని, స్వామిరాజ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

రాజాపేట : మండలంలోని కాల్వపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన జన్నపల్లి మధుసూదన్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య సబిత, కుమారులు ప్రవీణ్ రెడ్డి, ప్రమోద్ రెడ్డిలు గురువారం నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సిరెడ్డి, ఉపాధ్యాయురాలు హరిత తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం

భువనగిరిటౌన్ : కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య భవన్‌లో జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 9న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పొలు, స్వామి, శ్రీనివాసాచారి, సల్లూరి కుమార్, చొక్కాకుమారి పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మించాలి

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమ్మ గుడి నుంచి ఏటి వరకు సీసీ రోడ్డు నిర్మించాలని సీపీఐ ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి పుల కరం మల్లేష్, జిల్లా చేనేత నాయకులు పోచం కన్నయ్య, సీపీఐ మోత్కూరు పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, సీపీఐ సీనియర్ నాయకులు తాడూరు లక్ష్మీనర్సయ్య, ప్రజా నాట్య మండలి మండల కార్యదర్శి గొలుసుల యాదగిరి, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు పెండెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ఫైర్‌స్టేషన్ సమీపంలో కబ్జా కు గురైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ కోరారు. గురువారం కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్, మండల అధ్యక్షులు కడారి కల్పనయాదవ్, కైరంకొండ అశోక్, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

భువనగిరి: భర్తతో గొడవపడి పిల్లలతో కలిసి మహిళ ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన పాలిమేర రాజు, అతడి భార్య మౌనిక బుధవారం డబ్బుల విషయంలో ఇంట్లో గొడవపడ్డారు. గురువారం ఉదయం మౌనిక తన ఇద్దరు పిల్లలతో కలిసి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో రాజు భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు.

రాజాపేటలో ఉచిత వైద్యశిబిరం

రాజాపేట : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామానికి చెందిన నెమిల కేదారి సహకారంతో శ్రీ వినాయక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్ గౌడ్, నవీన్, స్వామి, వెంకటేష్, భద్రయ్య, ప్రభాకర్, లక్ష్మణ్, శ్రీరాములు పాల్గొన్నారు.

ఖోఖో ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కృష్ణమూర్తి

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన నాతి కృష్ణమూర్తి ఆల్ ఇండియా ఖోఖో ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికయ్యారు. ఆల్ ఇండియా ఖోఖో ఫెడరేషన్ ఢిల్లీ కార్యాలయంలో ఈ నెల 2న ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల్లో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఆయన ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికైన నాతి కృష్ణమూర్తిని పలువురు స్థానిక నాయకులు అభినందించి సన్మానించారు.

జూనోసిస్‌పై అవగాహన

రాజాపేట : ప్రపంచ జూనోసిస్ డేను పురస్కరించుకుని మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు జంతువుల నుంచి మనషులకు సంక్రమించే వ్యాధులపై గురువారం మండల పశువైద్యాధికారి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. వ్యాధులు ఏ విధంగా సంక్రమిస్తాయి వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ



బాలికలకు సైకిళ్లు అందజేస్తున్న డీఈఓ సత్యనారాయణ, దాత శంకరయ్య

వలిగొండ : మండలంలోని ఆరూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న జంగారెడ్డిపల్లికి గ్రామానికి చెందిన విద్యార్థినులకు రిటైర్డ్ ఉపాధ్యాయుడు బుస్స శంకరయ్య ఆయన కుమారులు రమేష్, నాగరాజులు సమకూర్చిన సైకిళ్లను గురువారం డీఈఓ సత్యనారాయణ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ సుంకోజు భాస్కర్, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజబాబు, విష్ణుమూర్తి, లత, ఆనంద్ ప్రసాద్, వీరస్వామి, శ్రవణ్, శ్రీదేవి , మంజుల, నస్రీన్ భిక్షపతి, వేలంగిని, చండీదాస్ పాల్గొన్నారు.